క్లుప్తంగా

మంత్రికి సత్కారం



మంత్రికి శాలువాకప్పి బొకే అందిస్తున్న భాషా

యాచారం: మండల పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు గురువారం బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించారు.

బీజేపీ నేతల గృహనిర్బంధం



బాటసింగారంలో విష్ణుగౌడ్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఇతర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో మండలంలోని బీజేపీ నేతలను గురువారం తెల్లవారుజామున పోలీసులు గృహనిర్బంధం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బండిగారి విష్ణుగౌడ్‌తో పాటు జిల్లా, మండల నాయకులను గృహనిర్బంధం అనంతరం పోలీసులు వారిని విడిచిపెట్టారు.

ఆంగోత్ తండాలో సీత్లా పండుగ



సీత్లా పండుగలో మర్రి నిత్య

మంచాల: మండల పరిధిలోని ఆంగోత్‌తండాలో గురువారం సీత్లా పండుగను వైభవంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యనిరంజన్‌రెడ్డిని గిరిజనులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు ఎంతో ఇష్టంతో జరుపుకునే పండుగ సీత్లా అని ఆమె కొనియాడారు. గిరిజనులకు ఆ దేవతామూర్తులు చల్లగా చూడాలని వేడుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘునాయక్, ఉప సర్పంచ్ రాజునాయక్, కాంగ్రెస్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి హరినాయక్, చందర్, ప్రవీణ్, మోహన్, సిద్ధు, కన్నా తదితరులు పాల్గొన్నారు.

రేపు 5కే రన్



ఇబ్రహీంపట్నం: 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవాలని శనివారం ఉదయం 6 గంటలకు 5కే రన్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో అనంతరెడ్డి తెలిపారు. గురునానాక్ కళాశాల నుంచి స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వరకు ఈ రన్ ఉంటుందన్నారు. 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో నిర్వహించే రన్‌లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

నేడు సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

ఇబ్రహీంపట్నం: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు ఇసి శేఖర్‌గౌడ్ తెలిపారు. బొంగులూరు గేట్ నుంచి బైక్ ర్యాలీతో ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక వైష్ణవి గార్డెన్‌లో గౌడ కులస్తుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. దీనికి అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గాంధీ చిత్రాన్ని వీక్షించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



గాంధీ చిత్రాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్: పట్టణంలో శ్రీ వేంకటేశ్వర, సాయిరాం థియేటర్‌లో గురువారం ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గాంధీ చిత్రాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఆమనగల్ మునిసిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ శ్యాంసుందర్‌లతో కలిసి వీక్షించారు. ఈ నెల 15 నుంచి 24వరకు పట్టణంలోని ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు విద్యాశాఖ తరుపున ఉచితంగా గాంధీ చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విజయకృష్ణ, కోఆప్షన్ పాషా, ఎంఈవో సర్దార్ నాయక్, సీఆర్పీ షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశపరిచిన మంత్రి పర్యటన

- క్షణాల వ్యవధిలోనే ఆస్పత్రి శిలాఫలకం ప్రారంభం
- ఎంపీపీ కొప్పు సుకన్య, యాచారం సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి వెళ్లేలోపే వెనుదిరిగిన హరీశ్‌రావు
- ఆస్పత్రి భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎంపీపీ



పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న ఎంపీపీ కొప్పు సుకన్య, ఎంపీడీఓ విజయలక్ష్మి తదితరులు

ఇబ్రహీంపట్నం/యాచారం: మంత్రుల పర్యటన యాచారం మండల అధికారులను, ప్రజాప్రతినిధులను నిరాశ పరిచింది. రాష్ట్ర వైద్య, విధాన పరిషత్ ఆస్పత్రికి నూతన భవన నిర్మాణ పనుల భూమి పూజ, శంకుస్థాపనకు గురువారం ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు రావాల్సి ఉంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గునుగల్ రిజర్వాయర్ అతిథి గృహంలో భోజన అనంతరం యాచారం మండల కేంద్రంలోని వైద్య, విధాన పరిషత్ ఆస్పత్రి భవన నిర్మాణ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేయాల్సి ఉంది. మంత్రి సబితారెడ్డి నియోజకవర్గం మహేశ్వరంలో కూడా ఇద్దరు మంత్రులు పర్యటించాల్సి ఉంది. సమయం మించి పోవడంతో ఇద్దరు మంత్రులు యాచారం మండల పర్యటనను రద్దు చేసుకున్నారు. మంత్రులు వస్తున్నారని యాచారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. గునుగల్‌లో భోజనం చేసిన తర్వాత మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డిలు మహేశ్వరం నియోజకవర్గానికి బయలుదేరగా స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మంత్రి హరీశ్‌రావు ఒక్కరే వెనుదిరిగి వచ్చారు.

క్షణాల్లోనే తిరు ప్రయాణం..

యాచారం మండల కేంద్రంలో వైద్య, విధాన పరిషత్ ఆస్పత్రి భవన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని క్షణాల్లో ప్రారంభించి హరీశ్‌రావు వెంటనే వెనుదిరిగారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి లేకుండానే శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఎంపీపీ కొప్పు సుకన్య, యాచారం సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి వచ్చే లోపే మంత్రి వెళ్లిపోవడంతో వారు నిరాశకు గురయ్యారు. అనంతరం ఎంపీపీ కొప్పు సుకన్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, ఆసుపత్రి వైద్యాధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి ఎందుకు వచ్చారు? ఎందుకు తొందరగా వెళ్లి పోయారో అర్థం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి భవన నిర్మాణ పనులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? అని ఎంపీపీ ప్రశ్నించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు కూడా బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో తరలిరావడంతో యాచారం రద్దీగా మారింది.



బీడీఎల్ ఇండస్ట్రీ రోడ్డు ప్రారంభోత్సవంలో మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి, ఎమ్మెల్యే

అంతా హడావుడితో..

ఇబ్రహీంపట్నం మండలంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పర్యటనలు గురువారం హడావుడిగా ముగిశాయి. రెండోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకొచ్చిన తర్వాత తొలిసారి వస్తున్న హరీశ్‌రావుకు ఫ్లెక్సీలు, జెండాలు, కటౌట్‌లు పెట్టి, పుష్ప గుచ్ఛాలు అందజేసి బీఆర్‌ఎస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. బొంగులూర్‌లో మహిళ సంఘాల సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలో బస్తీ దవాఖాన, ఇబ్రహీంబాషా నుంచి బీడీఎల్, ఇండస్ట్రీస్ పార్కుకు రూ.17 కోట్లతో నిర్మించిన రహదారిని, తట్టిఖానా వద్ద రూ.6 కోట్లతో నిర్మించిన రెండు ఎస్టీ గురుకులాలకు, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డయాలిసిస్ కేంద్రాన్ని, క్యాంపు కార్యాలయం వద్ద రూ.2.5 కోట్లతో నిర్మించిన ఆర్డీఓ భవనానికి ప్రారంభోత్సవాలు చేశారు. తట్టిఖానా ఎస్టీ గురుకులం వద్ద రూ.5 కోట్లతో నిర్మించనున్న డార్మెంటరీ భవన నిర్మాణానికి, రూ.5 కోట్లతో ఇబ్రహీంపట్నంలో వేయనున్న అంతర్గత సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, ఎంపీపీ కృపేశ్, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, కమిషనర్ రవీంద్రసాగర్, రామోజీ ఫిలిం సిటీ ఎండీ విజయేశ్వరి, క్యామ మల్లేశ్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుపై ఆందోళన



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో అక్రమ అరెస్టుపై ఆందోళన కాంగ్రెస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. తుర్కయంజాల్‌లో మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయాల్సిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటనలో కౌన్సిలర్ మంగమ్మ, కాంగ్రెస్ నాయకుడు శివకుమార్‌లను ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు గురువారం ఉదయం తరలించారు. శిలాఫలకంపై కౌన్సిలర్ మంగమ్మ పేరు లేకపోవడంతో ఈ వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు పలువురు పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైర్‌పర్సన్ అనురాధ, కాంగ్రెస్ నాయకులు ఇసీ శేఖర్‌గౌడ్, మర్రి నిరంజన్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పోలీసుల తీరుపై మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వస్తుండటంతో పోలీస్‌స్టేషన్ గేట్లను మూసివేశారు. అనంతరం మంగమ్మ, శివకుమార్‌లను స్థానిక కోర్టుకు సాయంత్రం తరలించారు.

ప్రోటోకాల్ అంశంపై ప్రశ్నిస్తే కేసులా?

మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డిలు తుర్కయంజాల్‌లో పాల్గొనే కార్యక్రమ ప్రోటోకాల్ అంశంపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలాకం ధ్వంసం కేసులో అరెస్టైన కౌన్సిలర్ మంగమ్మ, కాంగ్రెస్ నాయకుడు కొత్తకుర్మ శివకుమార్‌లను గురువారం సాయంత్రం న్యాయస్థానం వద్ద ఈ వివాదానికి సంబంధించిన విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ కౌన్సిలర్లపై పోలీసులు అనుసరించిన తీరును తీవ్రంగా ఖండించారు. చట్టాలకు సంబంధించిన నియమ నిబంధనలను ఆధికట్ల సీఐ, ఎస్‌ఐలు అతిక్రమిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, కాంగ్రెస్ నాయకులు ఇసి శేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

ఎంపీడీఓపై సర్పంచుల ఆగ్రహం

మంత్రి పర్యటనలో అవమానపరిచారని అసహనం



ఎంపీడీఓ, ఎంపీఓలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలువురు సర్పంచులు

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవంలో తమని అవమానపరిచారంటూ పలువురు సర్పంచులు మండల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమం గురించి తమకు ఆహ్వానం పంపించిన మండల అధికారులు తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత తహసీల్దార్ కార్యాలయం లోపలికి రానియకుండా పోలీసులచే అడ్డుకున్నారని ఆరోపించారు. అంత మాత్రానికి తమని ఎందుకు ఆహ్వానించారంటూ కొద్దిసేపు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఇలా ఆహ్వానించి అవమానానికి గురిచేసే సంఘటనలు చోటుచేసుకునే పరిస్థితులు ఉంటే తమకు ఆహ్వానాలు పంపించొద్దని పలువురు సర్పంచులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల ఎంపీడీఓ మమతాబాయి, ఎంపీఓ వినోదలను పలువురు ప్రజాప్రతినిధులు తమకు జరిగిన అవమానంపై మంత్రులు అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత నిలదీశారు.

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎంపీపీ కమ్లీమోత్యానాయక్
- అభివృద్ధి పనులకు భూమిపూజ



నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: మారుమూల గ్రామాలతో పాటు, పల్లెలు, తండాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. గురువారం ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీలో మండల పరిషత్ నిధులు రూ.7లక్షలతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణసాయిలు, ఎంపీటీసీ ఉమావతి, ఉప సర్పంచ్ ముత్యాలు, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, కరుణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రాములును కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

కడ్తాల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు జన్మదినం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రాములును వారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

మంచాల: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యమని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడలో బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం గ్రామశాఖ అధ్యక్షుడు దండేటికార్ రాజేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేవిధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. సంక్షేమ ఫలాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు పార్టీకి అండగా నిలవాలని కోరారు. మంచాల మండలంలో బీఆర్‌ఎస్‌ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో దళిత బంధు, గృహలక్ష్మి పథకంతో లబ్ధిదారులకు మరింత మేలు చేకూరనుందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో గ్రామాల రూపురేఖలు మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుకుడాల అంజిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సుఖన్య శేఖర్‌రెడ్డి, గణేష్, మాజీ సర్పంచ్ యాదయ్య, సాతిరి కృష్ణ, వెంకటేష్, హరికృష్ణ, పంది మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

మండలం సాధించే వరకూ పోరాటం

కాంగ్రెస్ నేత డేవిడ్



రిలే నిరాహార దీక్షలో జేఏసీ నాయకులు, డేవిడ్

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా సాధించే వరకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత డేవిడ్ అన్నారు. మండలం ప్రకటించేంత వరకూ దీక్షలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన దీక్షాశిబిరంలో మాట్లాడుతూ గట్టుఇప్పలపల్లి గ్రామానికి మండల ఏర్పాటునకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, వనరులు అన్నీ ఉన్నాయని గుర్తు చేశారు. అభివృద్ధి పరంగా గట్టుఇప్పలపల్లి అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. గతంలో 41 రోజులు దీక్షలు చేశామని, ప్రస్తుతం 46 రోజులుగా నిరసనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, నాగయ్య, అంజయ్య, శివయ్య, జంగయ్య, దామోదర్, జంగోజీ, శ్రీధర్, రాజు, పవన్ వాల్మీకి, జంగయ్య, అశోక్, మాజీ సర్పంచ్ జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దైవత్వంతో సమాజంలో శాంతి సౌభాగ్యం



పడకల్‌లో స్లాబ్ వేయిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

తలకొండపల్లి: సమాజంలో దైవత్వంతో శాంతి సౌభాగ్యం కలుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పడకల్‌లోని పోచమ్మ ఆలయఅభివృద్ధికి కృషి చేస్తానని, శిథిలమైన దేవాలయాలను మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిని కలుసుకొని ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలు చెప్పారు. దీనికి స్పందించిన ఆయన గురువారం ఆలయ నిర్మాణానికి స్టీల్, ఇతర మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ప్రభాకర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసురెడ్డి, తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

మీర్‌పేట: శివసాయినగర్ కాలనీలోని శ్రీగౌరీ నీలకంఠేశ్వరస్వామి సమేత లక్ష్మీగణపతి దేవాలయంలో శ్రీగాయత్రి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం నిత్య సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు దేవరకొండ లక్ష్మీనరసింహ శాస్త్రి, ప్రధాన అర్చకులు లక్ష్మీగణపతిరావు ముందుగా ఆలయంలో గణపతి పూజ, కుంకుమార్చనలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటకృష్ణారావు, వెంకటరమణ, శివరామప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

హామీల అమలులో సీఎం విఫలం



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: పేదలను దగా చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములుయాదవ్ డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు గురువారం బాలాపూర్ మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీల అమలులో కేసీఆర్ విఫలమయ్యారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా.. లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వలేదన్నారు. కొత్త పింఛన్లు, నిరుద్యోగభృతి పత్తాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ మారిన సబితారెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మున్సిపల్ చైర్మన్ కిరాయి హంతకులతో యూట్యూబర్ బావజీర్‌ను హత్య చేయించడంపై ఆమె స్పందించకపోవడం దారుణమన్నారు. మీర్‌పేటకు చెందిన ఓ ఎస్టీ మహిళను పోలీసులు విచక్షణారహితంగా కొట్టినా బాధితులకు న్యాయం చేయలేదని ఆరోపించారు. అనంతరం మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య, ధీరజ్‌రెడ్డి, కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, మల్లేశ్, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి, పిట్ట ఉపేందర్, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, బడంగ్‌పేట కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో విద్యుత్ దీపాల ఏర్పాటునకు సాయం

కందుకూరు: బైరాగిగూడ సమీపంలోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు చేయూతనందించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లోజు వినోద్‌చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులునాయక్ గురువారం వైస్ ప్రిన్సిపల్ వసుంధరకు రూ.20 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దంతోజు నరసింహాచారి, పార్టీ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అఫ్జల్‌బేగ్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, బుక్క పాండు రంగారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే పథకాల ప్రకటన

- ఓట్ల కోసం కేసీఆర్ పూటకో మాట
- బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య యాదవ్

యాచారం: కేసీఆర్ ఎన్నికల కోసం పూటకోక మోస పూరిత ప్రకటనలు చేస్తూ, ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ 19న యాచారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మహాధర్నాకు యాచారం మండలంలోని 24 గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులను తరలించేవిధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావడం కోసం దళితబంధు, గృహలక్ష్మి, బీసీబంధు పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను తన వైపు తిప్పుకునే కుట్ర చేస్తున్నాడని వారు ఆరోపించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ధరణి పేరుతో రైతుల భూములకు రక్షణ లేకుండాపోయిందన్నారు. వీఆర్ఏ, వీఆర్‌ఓల ఉద్యోగులను తొలగించి గ్రామాల్లో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఎద్దేవ చేశారు. ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై ప్రజా వ్యతిరేకతపై ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో నాగని యాదయ్య, గోగికార్ రమేష్, గొల్లపల్లి జంగయ్యగౌడ్, బూర యాదయ్య, గొల్లపల్లి శ్రీధర్, పుప్పాల శాంతికుమార్, నక్క శ్రీనువాస్ యాదవ్, పల్లపు నరేష్, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, సంగెం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడి ఆలయం అభివృద్ధి చేస్తాం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



రాఘవేందర్‌రెడ్డిని సన్మానించిన గౌడ సంఘం నాయకులు

కడ్తాల్: కంఠమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులతో ఆలయ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా తోడ్పాటునందిస్తానని గౌడ సంఘం నాయకులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గౌడ సంఘం నాయకులు రాఘవేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేశ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, యాదయ్యగౌడ్, కేశవులుగౌడ్, వెంకటయ్యగౌడ్, శంకరయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



కడ్తాల్: ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి



ఆమన్‌గల్: బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

కడ్తాల్: కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేసిన మాసనోళ్ల మణెమ్మ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి సర్పంచ్ రూ.10 వేలు, ఎంపీటీసీ రూ.4 వేలు, రాఘవేందర్ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, మల్లయ్య, భిక్షపతి, పాల్గొన్నారు.

ఆమన్‌గల్‌లో..

ఆమన్‌గల్: మునిసిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. పదోతరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రుల బృందం గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.36వేలు అందచేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులను గ్రామస్తులు కొనియాడారు.



లావణ్యకు చెక్కు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

చిన్నారుల చదువుకు 'ఉప్పల' చేయూత

తలకొండపల్లి: తండ్రి కోల్పోయిన ఆడపిల్లల చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూత నందించాడు. కల్వకుర్తి మండలం లింగస్వామిపల్లెకు చెందిన ఆవుల సలేశ్వరం కుమార్తెలు లావణ్య పాలిటెక్నిక్, రాధా ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. సలేశ్వరం ఇటీవలే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ వారి ఆర్థిక పరిస్థితిని గమనించి పిల్లలను చదువుకోవడానికి గురువారం ట్రస్టు సభ్యులచే రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్‌లో అందజేశారు.